వేములవాడ పట్టణంలో పోలీసుల కవాతు

వేములవాడ పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వేములవాడ, ఫిబ్రవరి 19: వేములవాడ పట్టణంలో బుధవారం పోలీసులు కవాతు నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు పోలీసులు కవాతు నిర్వహించిన అనంతరం పట్టణ సీఐ వీరప్రసాద్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుతోపాటు రాజన్న సన్నిధిలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కవాతు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు రమేశ్, ప్రేమానందం, వెంకట్ రాజం, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రుద్రంగిలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా సంక్షేమాధికారి

రుద్రంగి/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి, ఫిబ్రవరి 19: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం అన్నారు. బుధవారం రుద్రంగి మండలం దేగావత్‌తండా, వీరునితండా, అడ్డాబోర్‌తండా, మానాల, బడితండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమతతో కలిసి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆహార పదార్థాలను పరిశీలించారు. అలాగే, ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లి, దుమాల, అల్మాస్‌పూర్, హరిదాస్‌నగర్‌లోని పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అలాగే, వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు బాబాయి చెరువు తండాలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఇక్కడ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పుట్టపాక లక్ష్మన్, S/o. సాయిలు, R/o. వేములవాడ, జిల్లా రాజన్న సిరిసిల్ల గారు మార్టిగేజ్ లోను నిమిత్తము రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో 50.00 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం. 4-2-148/1 గల దానిని TYGER CAPITAL PVT.LTD, కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ పుట్టపాక లక్ష్మన్ గారు ఇట్టి ఇంటి ప్లాటును గాలిపెల్లి నిరంజన్, S/o. ఆనందయ్య, R/o. వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4717/2007 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 1622/2006 గలది పోయినదని పుట్టపాక లక్ష్మన్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై గాని, తనఖా పెడుతున్న పై ప్రాపర్టీపై గాని ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సరుకు లోను మంజూరు విషయంలో TYGER CAPITAL PVT.LTD, కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ఫ్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST

★ **Rangu Mysaiah** S/o. Rangu Chennaiah, H.No. 1-5/4, Cheerlavancha, Vemulawada mandal, Rajanna Sircilla Dist. My Passport No. V6985187 Lost by travelling If any body found please Cell. 6300566234.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

చిన్నారులకు వ్యాక్సిన్ వేయించాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 19: జిల్లా కేంద్రంలోని చంద్రంపేట, చిన్నబోనాల ఆరోగ్య ఉప కేంద్రాల్లో బుధవారం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి రజిత పరిశీలించారు. ఐదు సంవత్సరాలోపు చిన్నారులందరికీ టీకాలు వేయించాలని సూచించారు. టీకా వేసిన రెండుగంటల సమయం వరకు తల్లి, చిన్నారులు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు. వ్యాక్సినేషన్ చేసిన ప్రదేశంలో నొప్పి, ఎరుపు, వాపు వంటివి వస్తే వెంటనే సమీపంలోని ఆశ కార్యకర్తకు లేదా ఏఎన్ఎంకు సమాచారమివ్వాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు, ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బంది, తదితరులున్నారు.

గాయత్రీలో జాబ్ మేళా

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించామని ప్రిన్సిపాల్ నాగ్రేంద్రబాబు తెలిపారు. సుమారు 37 కార్పొరేట్ కంపెనీలు ఐటీ, నాన్ ఐటీ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. 600 మంది నిరుద్యోగులు పాల్గొన్నట్లు సిబ్బంది తెలిపారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

చందుర్తి, ఫిబ్రవరి 19: మూడపెల్లి స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ శాశ్వత చైర్మన్ జోగినపల్లి పృథ్వీధర్‌రావు పర్యవేక్షణలో స్వామివారికి పుస్తె మట్టెలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇక్కడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య తదితరులున్నారు.

జాతరకు విరాళం అందజేత

రుద్రంగి, ఫిబ్రవరి 19: మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో జాతరకు గ్రామానికి చెందిన యాసోజి రాజేశ్వర్–స్రవంతి దంపతులు లక్ష రూపాయల విరాళం అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. జాతర సందర్భంగా అన్నదానానికి విరాళం అందించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ నాయకులు తూం జలపతి, తదితరులున్నారు.

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

బీఆర్ఎస్ సమావేశంలో మనోళ్లు

సమావేశానికి హాజరయ్యే ముందు రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 19: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు హాజరయ్యారు.

మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బోయినపల్లి (వేములవాడ), ఫిబ్రవరి 19: బోయినపల్లి గురుకుల మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షకు ఎంపికయ్యారని బుధవారం ప్రిన్సిపాల్ రఘునాథ్ తెలిపారు. బోయినపల్లి మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న హాసిని, మేఘనలకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రఘునాథ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.

ఎన్నికల హామీలు అమలుచేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నేత రవిగౌడ్

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 19: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వృద్ధులకు రూ.4వేలు పింఛన్, మహిళలకు రూ.2500, వరికి రూ.500 బోనస్, యువతులకు స్కూటీలు, తదితర హామీలన్నింటినీ అమలు చేయాలన్నారు. హామీలను గాలికి వదిలి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అనీల్, శ్రీకాంత్, వెంకటేశ్, రాజు, అక్రం, లక్ష్మణ్, రాజేందర్, తదితరులున్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

చీర్లవంచలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్/వేములవాడ/చందుర్తి/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19: జిల్లాలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేములవాడ మండలం చీర్లవంచ, అయ్యోరుపల్లి, ఆరెపల్లి, జయవరం, బొల్లారంలో శివాజీ జయంతి వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. చీర్లవంచలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సిలువేని మల్లేశం, నాయకులు పాల్గొన్నారు. అలాగే, అరెపల్లిలో జరిగిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవితోపాటు అయ్యోరుపల్లి మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఇక్కడ పిల్లి కిషన్, పూణ్యానాయక్, ఇంద్రారెడ్డి, బాలయ్య, మధు, జితేందర్‌రెడ్డి, పందిల్ల శ్రీనివాస్ ఉన్నారు.

మహా శివరాత్రికి ముమ్మర ఏర్పాట్లు

ధర్మగుండం వెనుక జరుగుతున్న రోడ్డు పనులు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 19 : వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ స్థలంలో శివార్చన వేదిక, ప్రత్యేక క్యూలైన్లు, ధర్మగుండం సమీపంలో అభివృద్ధి పనులను బుధవారం ఆలయ ఈఈ రాజేశ్ పర్యవేక్షణలో చేపట్టారు. ఇక్కడ ఆలయ డీఈ మైపాల్‌రెడ్డి, ఏఈవో రాంకిషన్‌రావు తదితరులున్నారు.

ఏకగ్రీవంగా తెలంగాణ జూడో సంఘం నూతన కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన తెలంగాణ జూడో సంఘం కార్యవర్గ సభ్యులతో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

కొత్తపల్లి, ఫిబ్రవరి 19: తెలంగాణ జూడో సంఘం నూతన కార్యవర్గాన్ని (2025–2029) బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హోటల్ మైత్రీలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ పరమేశ్వర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పరిశీలకులుగా జాయ్ వర్గీస్ కే, తెలంగాణ ఒలింపిక్ సంఘం నుంచి పీ మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికారిక సంస్థ నుంచి వీ శ్రీనివాస్ హాజరయ్యారు. నాలుగు ఏండ్ల పాటు నూతనంగా కార్యవర్గం పని చేస్తుందని ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు. తెలంగాణ జూడో సంఘం అధ్యక్షుడిగా బండ రాజ్‌కుమార్ (వరంగల్), ప్రధాన కార్యదర్శిగా గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి (కరీంనగర్), ఉపాధ్యక్షులుగా కడారి అనంతరెడ్డి (కరీంనగర్), పబ్బతి బాలరాజు (యాదాద్రి భువనగిరి), బాదినేని రాజేందర్‌రెడ్డి (జగిత్యాల), మాటేటి సంజీవ్‌కుమార్ (పెద్దపల్లి), సంయుక్త కార్యదర్శులుగా రాయిరెడ్డి శంకర్‌రెడ్డి (సిద్దిపేట), సిలివేరి మహేందర్ (పెద్దపల్లి), తిప్పారపు సత్యనారాయణ (రాజన్న సిరిసిల్ల), చందనగిరి నాగరాజు (వరంగల్), కోశాధికారిగా రాయిరెడ్డి మహేందర్‌రెడ్డి (సిద్దిపేట), కార్యవర్గ సభ్యులుగా ఏ సాయిచరణ్ (ఆదిలాబాద్), వై సాయికిరణ్ (నిర్మల్), కే తిరుపతిగౌడ్ (రాజన్న సిరిసిల్ల), కే రాకేశ్ (ఆసిఫాబాద్), ఏ రమేశ్‌రెడ్డి (మంచిర్యాల), ఎం శ్రీనివాస్ (జగిత్యాల) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాగా తెలంగాణ జూడో సంఘానికి చైర్మన్‌గా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను పలు జిల్లాల నుంచి హాజరైన జూడో సంఘం ప్రతినిధులు సన్మానించారు.

గంజాయి నిందితులపై నిఘా

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 19: గంజాయి అక్రమ రవాణా, గతంలో కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఈ సంవత్సరంలో నమోదైన కేసుల వివరాలను ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 22 కేసులు నమోదు చేసి 48మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా వారి వద్ద నుంచి 2.200 గ్రాముల గంజాయి, 12 మొక్కలను స్వాధీనం చేసినట్లు వివరించారు. గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్టులు నిర్వహించి వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయించినా, సాగు, రవాణా చేసిన వారి వివరాలు 871265 6392కి అందించాలని సూచించారు.

అసత్య ప్రచారం చేయద్దు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 19 : అధికారులపై అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ బుధవారం హెచ్చరించారు. మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శశిధర్ గౌడ్ వాట్సాప్ ద్వారా ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టి అలజడి సృష్టిస్తున్నందున ఆయనపై కేసు నమోదు చేశామని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రజల్లో అశాంతి, అలజడి సృష్టించినా, అధికారులపై అసత్య ఆరోపణలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 19 : వేములవాడ రూరల్ మండలం మల్లారం సబ్‌స్టేషన్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించామని సెస్ అధికారులు వెల్లడించారు. రానున్న ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లారం సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ పీఆటీఆర్‌ను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎస్ఈ రమేశ్‌బాబుతోపాటు సెస్ అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్, ఫిబ్రవరి 19 : మండల కేంద్రానికి చెందిన ఆనరాశి శేఖర్, గంధ సత్యనారాయణ గ్రామాల్లో తిరుగుతూ పీడీఎస్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు నిల్వ ఉంచిన బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. మొర్రాయిపల్లె గ్రామ శివారులో 12 క్వింటాళ్ల నిల్వ ఉంచిన రేషన్ బియ్యం డొక్క ప్రవీణ్‌కు విక్రయించేందుకు వెళ్తుండగా పక్కా సమాచారంతో పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ గణేశ్ తెలిపారు.

తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 19: తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండలంలోని గన్నెవానిపల్లె ఆమ్లెట్ గ్రామం మామిళ్ల వారి పల్లె, నరసింహుల తండాల వాసులు కోరారు. బుధవారం రెండు తండాల వాసులు బోర్ నుంచి నీరు రాకపోవడంతో నిరసన తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటి పోయి బోరు బావుల్లో నీరు తగ్గడంతో సమస్య మరింత అధికమైందని మిషన్ భగీరథ నీరు సరిగా రావడంలేదన్నారు. తండా వాసులకు మిషన్ భగీరథ నీరు మూడు రోజులకు ఒకసారి వస్తోందన్నారు. అలాగే, తాము కూలీ, వ్యవసాయ పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నామని సమయపాలన లేకుండా నీరు వదలడంతో ఇబ్బందులు కల్గుతున్నాయన్నారు. అధికారులు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డిని వివరణ కోరగా గ్రామానికి వచ్చే బోరు బాయిలో నీరు తగ్గడంతో కొంత సమస్య ఉందని, నీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పై అధికారులకు విన్నవించామన్నారు. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇక్కడ స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం చేస్తే కేసులు

కలెక్టరేట్, ఫిబ్రవరి 19 : సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై పలు కేసులు ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. తనపై ఎటువంటి కేసులు లేవని, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్న వారిపై, అసత్యాలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొంత మందిపై కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆధారంగా మీడియా, సామాజిక మాధ్యమాల్లో వార్తలు ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 19: అధికారులను కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ బుధవారం ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈమేరకు జిల్లా అధికారులను కించపరిచే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులను చేసిన గుండారపు గణేశ్, ఆకుల శ్రీనివాస్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మరికొంత మందిపై కూడా చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారుల వ్యక్తిగత విషయాలకు సంబంధించి అసభ్యకర పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల నిరీక్షణ



విద్యార్థులతో ఎస్ఐ ఎల్లయ్య గౌడ్

వీర్నపల్లి, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సాయంత్రం ఇంటికి చేరడానికి బస్సులు రాకపోవడంతో రాత్రి వరకు నిరీక్షించారు. వీర్నపల్లి మండలం నుంచి మద్దిమల్ల, వన్‌పల్లి వెళ్లాల్సిన విద్యార్థులకు పాఠశాల సమయానికి అనుగుణంగా బస్సులు రావడం లేదని విద్యార్థులు వాపోయారు. పాఠశాల విడిచిపెట్టిన సమయం నుంచి రాత్రి వరకు బస్సులు రాకపోవడంతో రోడ్డుపై చిన్నారులు బిక్కు బిక్కుమంటూ గడిపారు. అదే సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న ఎస్ఐ ఎల్లయ్య గౌడ్ విద్యార్థులను గమనించి బస్సు వచ్చేంతవరకు ఉండి విద్యార్థులను వారిని ఇళ్లకు పంపించారు.

స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించాలి

పోలీస్ స్టేషన్‌ను సందర్శిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

గంభీరావుపేట, ఫిబ్రవరి 19: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. వీరితో సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

మిషన్స్ అండ్ శాటిలైట్ ప్రదర్శన

హన్మాజీపేట పాఠశాలలో ప్రదర్శనపై వివరిస్తున్న విద్యార్థులు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 19 : వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాలలో కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో మిషన్స్‌అండ్ శాటిలైట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో మిస్సైల్స్, శాటిలైట్స్, రాకెట్స్ ప్రయోగం, చంద్రయాన్‌కు సంబంధించి మోడల్స్ ప్రదర్శించి వివరించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా ప్రేరణ కలిగించి శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టినేని శ్రీకాంత్‌రావు, కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెంట్ స్టేట్ కోఆర్డినేటర్ సాయి, సైన్స్ ఉపాధ్యాయులు కిషన్, వేణుమాధవ్, వెంకటేశం, శ్రీలత పాల్గొన్నారు.

రాజన్న హుండీ ఆదాయం రూ.కోటీ 69 లక్షలు

హుండీ లెక్కింపులో ఆలయ అధికారులు,సిబ్బంది

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 19 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ ఆదాయం ఒక కోటీ 69 లక్షల 76 వేల 867 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆలయ హుండీ లెక్కింపులో 116 గ్రాముల బంగారం, 9 కిలోల 800 గ్రాముల వెండి సమకూరినట్లు, ఈ ఆదాయం కేవలం 15 రోజులది మాత్రమేనని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈవోలు, పర్యవేక్షకులు,ఆలయ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, శివరామకృష్ణ భజనమండలి సభ్యుల ఆధ్వర్యంలో 300 మంది భక్తులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19: తిమ్మాపూర్‌కు చెందిన బీమరి అంజయ్య, అతని భార్య మనెవ్వపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అంజయ్య వారి ఇంటి స్థలంలో తన బంధువు నర్సింలు ఇల్లు కనిపించకుండా గోడను నిర్మిస్తున్నాడు. ఈ క్రమంలో నర్సింలు ఆ గోడను ధ్వంసం చేశాడు. దీంతో అంజయ్యక